# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 332 | పేజీలు: 4 | వెల: రూ.4/- | బుధవారం 9 జులై 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## కూల్‌డ్రింక్‌లో నిద్రమాత్రలు కలిపి యువతిపై లైంగికదాడి

### ధర్మపురి మండలంలో ఘటన.. నిందితుడి రిమాండ్

ధర్మపురి, జులై 4 (నమస్తే ఉదయం)



కూల్ డ్రింక్‌లో నిద్రమాత్రలు కలిపి ఇచ్చి పందొమ్మిదేళ్ల యువతిపై ఓ ఆన్‌లైన్ పత్రిక విలేకరి లైంగికదాడి చేసి, వీడియోలు తీసిన ఘటన జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలో వెలుగు చూసింది. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడం కలకలం రేపింది. బాధితురాలి తల్లి ఫిర్యాదుతో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# పలువురు కేంద్రమంత్రులతో రేవంత్ భేటీ

### సరిపడా యూరియా విడుదల చేయాలని నడ్డాకు వినతి

### జహీరాబాద్ ఇండస్ట్రియల్ సిటీకి సహకరించాలని గోయల్‌కు అభ్యర్థన





న్యూఢిల్లీ, జులై 8 (నమస్తే ఉదయం)

న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ వరుసగా భేటీ- అయ్యారు. అందులోభాగంగా జెపి నడ్డా, పీయూష్ గోయల్‌లతో భేటీ అయారు. తెలంగాణ రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కలిశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్-జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గానూ కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడం.. సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కోరారు. జుల్కై నెలకు సంబంధించి 63 వేల మెట్రిక్ టన్నులు దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా, 97 వేల మెట్రిక్ టన్నుల విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా

..మిగతా 2లో




## నీళ్లు ఆంధ్రాకు... నిధులు ఢిల్లీకి

### నియామకాలు సొంతవారికి

### మాట తప్పడం రేవంత్‌కు అలవాటే

### ఆరు గ్యారెంటీలు.. 420 హామీలో మోసం

### ప్రెస్‌క్లబ్ వద్ద కెటిఆర్ బృందం హంగామా

హైదరాబాద్, జులై 8 (నమస్తే ఉదయం)

తెలంగాణ ఉద్యమం,పోరాటం నీళ్లు, నిధులు, నియామకాలకోసమే అన్నది అందరికీ తెలుసని, కాంగ్రెస్ కూడా ఇప్పుడు అదే అనుసరిస్తోందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు. నీళ్లేమో ఆంధ్రాకు, నిధులు రాహుల్‌కు, నియామకాలు కొందరు తాబేదార్లకు అప్పగించారని మండిపడ్డారు. మాట తప్పడం సీఎం రేవంత్‌రెడ్డికి అలవాటేనని కేటీఆర్ అన్నారు. రైతు సంక్షేమం తదితర అంవాలపై చర్చకు సిద్ధమంటూ ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరిన కేటీఆర్ మంగళవారం ఉదయం ప్రెస్‌క్లబ్ వద్దకు వచ్చారు. ఆయన వెంట మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు,

..మిగతా 2లో




## ట్రంప్ ఎఫెక్ట్... పెరగనున్న వీసా ఫీజులు

### అమెరికా నాన్-ఇమిగ్రెంట్ వీసాలపై కొత్తగా ఆర్థిక భారం

### 250 డాలర్ల 'వీసా ఇంటిగ్రిటీ ఫీజు'ను తప్పనిసరి చేసిన ప్రభుత్వం

2

# కృష్ణా, గోదావరి జలాలపై చర్చకు సిద్ధమే



### అసత్యాలతో ప్రజలను మభ్య పెట్టలేరు

### కెటిఆర్ లెక్కలకు సమాధానం ఉంది.. అసెంబ్లీలో ఏ అంశమైనా చర్చిస్తాం


### కెటిఆర్ విమర్శలపై భట్టి ప్రతి విమర్శలు

### మానుకోటలో పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

మహబూబాబాద్, జులై 8 (నమస్తే ఉదయం)

బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లెక్కలు తీసుకొని అసెంబ్లీకి వస్తే ఏ అంశమైనా చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. కృష్ణా, గోదావరి బేసిన్ జలాలపై చర్చకు ఎప్పుడైనా సిద్ధమేనని సవాల్ విసిరారు. కాళేశ్వరం నిర్మించి పది ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదని, అసత్యాలు మానకపోతే.. బిఆర్‌ఎస్ కు డిపాజిట్లు రావని అన్నారు. నోరుందికదా అని కెటిఆర్ ఏది పడితే అది మాట్లాడమేనా? అని భట్టి ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి ఒకరికి సవాల్ విసిరితే మరొకరు బయటకు వచ్చారని అన్నారు. మహబూబాబాద్‌లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ

..మిగతా 2లో



### అహ్మదాబాద్ విమాన ప్రమాదం

## కేంద్రానికి ఏఏఐబీ ప్రాథమిక నివేదిక

### ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం ప్రాథమిక నివేదిక అందజేత

న్యూఢిల్లీ, జులై 8 (నమస్తే ఉదయం)

అహ్మదాబాద్ విమాద ప్రమాద ఘటనపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ప్రాథమిక నివేదికను రూపొందించింది. ఇప్పటివరకు జరిగిన

..మిగతా 2లో

# పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై8 (నమస్తే ఉదయం)

ఎగువన ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టు గేట్ల నుంచి జూరాలకు వరద భారీగా వస్తున్నది. దీంతో జూరాల 14 గేట్లు ఎత్తి దిగువకు విడదల చేయడంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ శ్రీశైలం వైపుకు పరుగులు తీస్తున్నది. ఎగువ ప్రాంతాల కురుస్తున్న వర్షాలకు ఆల్మట్టి ప్రాజెక్టుకు భారీగా వరద కొనసాగుతోంది. మంగళవారం నాటికి ఆల్మట్టి డ్యాంకు 1,08,280 క్యూసెక్కులు వచ్చి చేరుతున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 129.72 టీఎంసీలు కాగా 91.08 టీఎంసీల నిల్వకు చేరింది. అయితే వరద కొనసాగుతుందని గుర్తించిన ప్రాజెక్టు అధికారులు దిగువకు నీటిని వదులుతున్నారు. ఆల్మట్టి నుంచి 72,500 క్యూసెక్కులు విడుదల చేయడంతో నారాయణపూర్ జలాశయానికి వరద చేరుకుంది. నారాయణపూర్ ప్రాజెక్టులోకి 1,14,972 క్యూసెక్కులు వస్తున్నాయి. 37 టీఎంసీల సామర్థ్యం ఉన్న నారాయణపూర్‌లో నిల్వ 31.25 టీఎంసీలకు చేరడంతో దిగువకు వదులుతున్నారు. నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి దిగువకు 1,00,657 క్యూసెక్కులను నీటిని విడుదల చేశారు.

ఎగువన ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టు గేట్ల నుంచి జూరాలకు వరద భారీగా ప్రవహిస్తోంది. మంగళవారం సా యంత్రం జూరాలకు 1.25 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. దీంతో ప్రాజెక్టు 14 గేట్లు ఎత్తి 94,962 క్యూసెక్కులను నదిలోకి వదిలారు. అలాగే పవర్‌హౌస్‌కు 29,053 క్యూ సెక్కులను వినియోగిస్తున్నారు. ఎడమ కాల్వకు 770 క్యూసెక్కులు, కుడి కాల్వకు 400 క్యూసెక్కులు విడుదల చేశారు. దీంతో ప్రాజెక్టు నుంచి మొత్తంగా 1,26,844 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో నమోదైంది. ప్రస్తుతం 7.952 టీఎంసీలు నిల్వ ఉన్నది.



# నీళ్లు ఆంధ్రాకు... నిధులు ఢిల్లీకి

మొదటి పేజీ తరువాయి...

కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. చర్చ కోసం సిఎం కోసం అంటూ ఖాళీగా పెట్టారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అరాచక పాలనలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. దాదాపు 600 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అంటూ ప్రజలను మోసం చేశారు. బేసిన్ల నాలెడ్జ్, బేసిక్ నాలెడ్జ్ లేని సీఎం చర్చకు రావాలి. బహిరంగ చర్చకు రేవంత్‌రెడ్డి సవాలు విసిరితే మేం వచ్చాం. సవాలు విసిరిన సీఎం ఇక్కడకు ఎందుకు రాలేదు? సీఎం రాకపోతే మంత్రులైనా వస్తారని భావించాం. బహిరంగచర్చకు రావాలని సీఎంకు మరోసారి చెబుతున్నాం. కొత్త తేదీ, ప్రదేశం రేవంత్‌రెడ్డి చెబితే మేం తప్పకుండా వస్తాం. అసెంబ్లీలో చర్చించేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నాం. మైకులు కట్ చేయకుండా.. పూర్తిగా మాట్లాడే అవకాశం ఇస్తే అసెంబ్లీలో కూడా చర్చకు సిద్ధం అని కేటీఆర్ అన్నారు. 18 నెలలుగా రైతులను మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా నిలబెట్టుకోకుండా రంకెలేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌కు రచ్చ చేయడం తప్ప.. చర్చ చేయడం రాదని ఎద్దేవా చేశారు. రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తే ఆయన చర్చకు రాలేదని, రేవంత్ మాట తప్పుతారని తెలిసినా సవాల్‌ను స్వీకరించామని కేటీఆర్ అన్నారు. తెలంగాణ నిధులు ఢిల్లీకి పోతున్నాయని, రైతులపై సీఎం రేవంత్ రెడ్డికి గౌరవం లేదని ఆరోపించారు. సీఎం ఢిల్లీకి ఎందుకు వెళ్లారని అడిగితే ఎరువుల బస్తాల కోసమని చెబుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఎవరికి బస్తాలు మోస్తున్నారో తెలియంది కాదని అన్నారు. రైతుబంధు అందరికీ ఇచ్చేశామని చెప్పుకుంటున్నారని, కొడంగల్‌లో ఎంతమంది రైతులకు రైతుబంధు పడలేదో జాబితా సిద్ధంగా ఉందని చెప్పారు. రైతుల మరణాల జాబితా కూడా తీసుకొచ్చామని, ఆనాటి ఎమర్జెన్సీ పరిస్థితి ఇప్పుడు తెలంగాణలో కనిపిస్తోందని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యమంటే సంక్షేమ పాలన అందిస్తారని అనుకున్నామని అన్నారు. కానీ పోలీస్ పాలన నడుస్తోందన్నారు. గురుకులాల్లో విద్యార్థులు మరణిస్తున్నా పట్టింపు లేదన్నారు. చర్చ కోసం రేవంత్ ఇంటికి రమ్మన్నా వెళ్తామని చెప్పారు. రేవంత్ స్థాయికి కేసీఆర్ అవసరం లేదని, తాము చాలని అన్నారు. కాంగ్రెస్ నేతలకు నిజాయితీ ఉంటే చర్చకు రావాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలన్నారు. కేటీఆర్‌తో చర్చకు వచ్చే సత్తా లేనప్పుడు.. రేవంత్ రెడ్డి మరోసారి సవాల్ చేయొద్దని చెప్పారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్ళింది యూరియా బస్తాల కోసం కాదని, ఏ బస్తాలు మోసి రేవంత్ ముఖ్యమంత్రి పదవిని కాపాడుకుంటున్నారో అందరికీ తెలుసని అన్నారు. రేవంత్ హయాంలో నీళ్ళు ఆంధ్రకు.. నిధులు ఢిల్లీకి.. నియామకాలు రేవంత్ తొత్తులకు దక్కుతున్నాయని అన్నారు. గురువు చంద్రబాబు కోసం తెలంగాణ నీళ్ళను ఆంధ్రకు పంపుతున్నారని ఆరోపించారు. రేవంత్ మోసాలు చేసి నాలుగు రోజులు తప్పించుకోవచ్చుని, కానీ ప్రజలు క్షమించరని కేటీఆర్ అన్నారు. సవాల్ విసిరి మాట తప్పడం సీఎం రేవంత్ రెడ్డికి అలవాటని ఆరోపించారు. 2018లో కొండగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి, ఆ తర్వాత మాట తప్పాడని గుర్తుచేశారు. అందకుముందు తెలంగాణ భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై ఈ ప్రభుత్వాన్ని 18 నెలలుగా నిలదీస్తున్నామని కేటీఆర్ అన్నారు. అభివృద్ధిపై చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎన్నో సార్లు ఆహ్వానించాం. అసెంబ్లీలో కాదంటే.. ప్రెస్‌క్లబ్‌లోనైనా చర్చకు రావాలని చెప్పా. రుణమాఫీ, రైతు బోనస్ వంటి అంశాలపై చర్చకు రావాలని ఆహ్వానించా. సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీలో ఉన్నారని తెలిసింది... సీఎం రాకుంటే మంత్రులైనా రావాలి. సీఎం ఇవాళ హాజరుకాకుంటే.. మరో రోజు చర్చకైనా మేం సిద్ధం. సీఎం రేవంత్‌రెడ్డికి వీలైన తేదీ, ప్రదేశం చెప్పాలని అడుగుతున్నాం. అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా మాట్లాడిస్తామని హామీ ఇస్తే.. అసెంబ్లీలో కూడా సిద్ధం. ఈ ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. రేవంత్‌రెడ్డి తప్పుకొంటే.. అభివృద్ధి అంటే ఏంటో కేసీఆర్ చేసి చూపిస్తారని కేటీఆర్ అన్నారు. మీడియాతో మాట్లాడిన తర్వాత పార్టీ నేతలతో కలిసి సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు బయల్దేరారు.

# పలువురు కేంద్రమంత్రులతో రేవంత్ భేటీ

మొదటి పేజీ తరువాయి...

రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే చేశారని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను తెలంగాణకు పెంచాలని సీఎం కోరారు. యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని... వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రితో సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్‌దర్శి రఘునందన్‌రావు, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఆయనకు సీఎం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ- అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందులోభాగంగా జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ. 596. 61 కోట్లను త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలకు ఆర్థిక సహాయం అందించాలని అడిగారు. హైదరాబాద్ - వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్



విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అభ్యర్థించారు. హైదరాబాద్ - బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ - విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫిజిబిలిటీని అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ఆదిభట్లలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు- చేసిందని.. ఈ నేపథ్యంలో హైదరాబాద్ - బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరో-డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని.. వాటికి సైతం మోదీ ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# ఉత్తరాదిన భారీ వానలు

న్యూఢిల్లీ, జులై 8 (నమస్తే ఉదయం)

దేశవ్యాప్తంగా రుతుపవనాల కారణంగా ఉత్తరాదీ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తర్‌ప్రదేశ్, బంగాల్, గుజరాత్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, జమ్ముకశ్మీర్ రాష్ట్రాల్లో ఎడతెరపిలేని వర్షాలు కారణంగా జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. రోడ్లన్నీ నదులుగా మారాయి. కొన్ని చోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. అంతేకాకుండాగంగా నదీ నీటి మట్టం క్రమంగా పెరగడం వల్ల పరివాహక ప్రాంతాలు జలమయ్యాయి. ఇదిలా ఉండగా మరో నాలుగు రోజులు పాటు విస్తారమైన వానలు ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, వారణాసిలోని ఘాట్‌లు నీట మునిగిపోయాయి. వందలాది మంది భక్తులను ఆకర్షించే గంగాహారతి నిర్వహణ వేదిక వరకు నీరు చేరుకుంది. ఫలితంగా గంగా హారతి స్థలిని మారుస్తారనే ప్రచారంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. ఇంకో రెండు అడుగుల మేర నీటి మట్టం పెరిగితే గంగా హారతి ఇచ్చే ప్రాంతం పూర్తిగా కనుమరుగు అవుతుందని స్థానికులు చెప్పారు. అయోధ్యలో కూడా సరయూ నది నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో నీటిమట్టం ప్రమాదకర స్థాయిని దాటింది. గంగా, సరయూ నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. భక్తులు పుణ్య స్నానాలు ఆచరించే ఘాట్‌ల వద్ద అదనపు బృందాలతో పాటు రెస్క్యూ సిబ్బందిని మోహరించారు. స్నానం ఆచరించేందుకు భక్తులు నది లోపలికి వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. తాము సూచించిన నిర్దిష్ట ప్రాంతాల్లో మాత్రమే పుణ్యస్నానాలు ఆచరించాలని భక్తులకు సూచించారు. బోటులో ఎనిమిది మంది మించి ప్రయాణం చేయవద్దని హెచ్చరించారు.



# రవీంద్రభారతిలో ఘనంగా రెడ్డి జాగృతి ఆత్మీయ సమ్మేళన మహోత్సవం

కూకట్‌పల్లి, జూలై 8 (నమస్తే ఉదయం) రవీంద్రభారతిలో రెడ్డి జాగృతి ఆత్మీయ సన్మాన మహోత్సవ రవీంద్రభారతి లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెడ్డి జాగృతి అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా నుండి పెద్ద సంఖ్యలో రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బట్టెంగారి మాధవ రెడ్డి పిలుపు మేరకు వివిధ రంగాల్లో గుర్తించబడిన రెడ్డి సహోదరులకు సన్మానం ఏర్పాటు చేశారు. ఇందులో రెడ్డి జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డితో పాటు రెడ్డి జాగృతి, సంక్షేమ సంఘం నాయకులు కేశిరెడ్డి హనుమంతు రెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, కర్ల తిరుపతి రెడ్డి, కేసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, ధోంతిరి భాస్కర్ రెడ్డి, ముత్యం వెంకట్ రెడ్డి, డాకురి అక్కిరెడ్డి, చిదురుప్ప కృష్ణారెడ్డి, పెద్దిబావి వీరారెడ్డి, తనుజ రెడ్డి వడాల, మల్లారెడ్డి విప్ప విష్ణువర్ధన్ రెడ్డి, దొంతిరి సోమిరెడ్డి, వంగేటి మోహన్ రెడ్డి, దుబాల వేణుగోపాల్ రెడ్డి, నల్ల అనంతరెడ్డి, మర్రెడ్డి సతీష్ రెడ్డి తదితరులకు ఈ కార్యక్రమంలో సన్మానించి షీల్డ్ లను జ్ఞాపికగా అందించారు.

# ట్రంప్ ఎఫెక్ట్... పెరగనున్న వీసా ఫీజులు!

న్యూఢిల్లీ, జులై 8 (నమస్తే ఉదయం)

అమెరికాలో విద్య, ఉద్యోగం, పర్యటన కోసం వెళ్లాలనుకునే వారికి ఇది కొంత భారంగా పరిణమించనుంది. అమెరికా ప్రభుత్వం తాజాగా నాన్-ఇమిగ్రెంట్ వీసాలపై 'వీసా ఇంటిగ్రిటీ ఫీజు' పేరుతో కొత్త రుసుమును ప్రవేశపెట్టింది. ఇటీవల ఆమోదం పొందిన 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు' చట్టంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. దీని ప్రకారం, వీసా దరఖాస్తుదారులు ఇకపై అదనంగా 250 డాలర్లు (రూ.21,435) తప్పనిసరిగా చెల్లించాల్సి ఉంటుంది.

ఈ కొత్త నిబంధన ప్రభావం ముఖ్యంగా అంతర్జాతీయ విద్యార్థులు, హెచ్-1బీ వీసాపై వెళ్లే సాంకేతిక నిపుణులు, పర్యాటకులపై పడనుంది. హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం (%ణనూ%) ఈ ఫీజును వసూలు చేయనుంది. ఇమిగ్రేషన్ సేవల సంస్థ ఫ్రాగోమెన్ నివేదిక ప్రకారం, ఈ ఫీజును 2026 నుంచి వినియోగదారుల ధరల సూచీ (%జూ×%) ఆధారంగా ఏటా పెంచే అధికారాన్ని కూడా డీహెచ్ఎస్‌కు కల్పించారు.

### రీఫండ్‌కు కఠిన నిబంధనలు

అయితే, వీసా నిబంధనలను కచ్చితంగా పాటించిన వారికి ఈ ఫీజును తిరిగి పొందే వెసులుబాటు కల్పించారు. వీసా పొందిన వ్యక్తి తన ఐ-94 గడువు ముగియడానికి కనీసం ఐదు రోజుల ముందు అమెరికాను విడిచి వెళ్లాలి. ఒకవేళ వీసా పొడిగింపు లేదా స్టేటస్ మార్పు కోసం దరఖాస్తు చేసుకోకుండా ఈ నిబంధన పాటించినా, లేదా గడువులోగా చట్టబద్ధంగా శాశ్వత నివాస హోదా పొందినా మాత్రమే ఈ 250 డాలర్ల ఫీజు రీఫండ్ అవుతుంది. ఈ రుసుముతో పాటు భవిష్యత్తులో ఐ-94, ఈఎస్‌టీఏ, ఈవీయూఎస్ వంటి ఇతర ఫీజులు కూడా పెరగనున్నాయని సమాచారం. ఈ మార్పులు శరణార్థుల వీసా దరఖాస్తులపై కూడా ప్రభావం చూపనున్నాయి.

# జ్యోతి మల్హోత్రాకు రెడ్ కార్పెట్


మొదటి పేజీ తరువాయి...

పాకిస్థాన్ నిఘా సంస్థలకు దేశ రహస్యాలు చేరవేస్తున్నారన్న ఆరోపణలతో ప్రముఖ యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్టవడం కేరళలో రాజకీయ దుమారాన్ని రేపింది. గతంలో ఆమెను కేరళ రాష్ట్ర పర్యాటక శాఖ ప్రచార కార్యక్రమాలకు ఆహ్వానించడంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మొదలైంది. ఈ వివాదంపై కేరళ ప్రభుత్వం స్పందించింది.

రాష్ట్ర ప్రభుత్వమే జ్యోతి మల్హోత్రాను అధికారికంగా ఆహ్వానించిందని సోమవారం బీజేపీ నేతలు ఆరోపణలు చేశారు. "పాకిస్థాన్‌తో సంబంధాలున్న వ్యక్తికి కేరళలో ఎందుకు రెడ్ కార్పెట్ పరిచారు? ఆమె పర్యటన ఉద్దేశం ఏమిటి? ఇక్కడ ఎవరెవరిని కలిశారు?" అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు.

ఈ ఆరోపణలపై కేరళ పర్యాటక శాఖ మంత్రి పీఏ. మహమ్మద్ రియాస్ స్పందిస్తూ వివరణ ఇచ్చారు. జ్యోతి మల్హోత్రా ఎంపికలో ప్రభుత్వానికి ఎలాంటి ప్రత్యక్ష ప్రమేయం లేదని స్పష్టం చేశారు. పర్యాటక ప్రచారానికి నియమించుకున్న ఓ ఏజెన్సీ, దేశవ్యాప్తంగా పలువురు ఇన్‌ఫ్లుయెన్సర్లను ఆహ్వానించిందని, వారిలో జ్యోతి మల్హోత్రా కూడా ఒకరని తెలిపారు. ఆమెపై గూఢచర్యం ఆరోపణలు వెలుగులోకి రావడానికి చాలా కాలం ముందే ఈ ప్రచార కార్యక్రమం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

'ట్రావెల్ విత్ జో' పేరుతో యూట్యూబ్ ఛానల్ నడుపుతున్న జ్యోతి మల్హోత్రా 2023లో పాకిస్థాన్ పర్యటనకు వెళ్లినప్పుడు అక్కడి నిఘా సంస్థల ప్రతినిధులతో సంబంధాలు ఏర్పరచుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలోనూ ఆమె పాక్ అధికారులతో మాట్లాడినట్లు సమాచారం. పూర్తి అవగాహనతోనే ఆమె ఈ చర్యలకు పాల్పడినట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ ఆరోపణల నేపథ్యంలో ఆమెను అరెస్టు చేసి విచారణ జరుపుతున్నారు.



# కృష్ణా, గోదావరి జలాలపై చర్చకు సిద్ధమే

మొదటి పేజీ తరువాయి...

సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రూ. లక్ష రుణమాఫీ విషయంలో మాజీ సిఎం కెసిఆర్ రెండుసార్లు మోసం చేశారని మండిపడ్డారు. తొలిసారి రుణమాఫీ పూర్తి చేసేందుకు ఐదేళ్ల సమయం తీసుకున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ నేతలు పదేళ్లలో రూ.లక్ష కోట్లు- దోచుకున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రం వాళ్ల సొత్తు అన్నట్లు- కేసీఆర్ కుటుంబం వ్యవహరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. 'తెలంగాణలో సంక్షేమ పనులు అభివృద్ధిని చూడలేని గత పాలకులు అవాకులు చెవాకులు పేలుతున్నారు. పేదలు తినే ప్రతి బుక్కలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనబడుతుంది. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. 14వ తేదీన 40 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడి పని చేస్తుంది. ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త గర్వంగా గల్లా ఎగిరేసుకోవచ్చని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 'ప్రజాపాలన ప్రగతిబాట' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ- కేంద్రంలో ప్రజాపాలన ప్రగతిబాట బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'డ్వాక్రా మహిళలకు 25 వేల కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. మహబూబాబాద్ నగరంలో మహిళ శక్తి భవనాన్ని ఏర్పాటు- చేస్తున్నాం. మహిళల కోసం 500 రూపాయలకు గ్యాస్ ఇస్తున్నాం. మహిళల సంక్షేమం ఇందిరమ్మ రాజ్య లక్ష్యం. ఆడబిడ్డలు సంతోషంగా ఉంటే ఆ ఇళ్ళు, ఊరు బాగుంటు-ంది. పేదలు కరెంట్ బిల్లులు కట్టలేదని విద్యుత్ సరఫరా నిలిపివేసిన చరిత్ర గత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. మా ప్రభుత్వం అదే పేదలకు ఉచిత విద్యుత్ ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నాయి. గత పాలకుల కుటుంబాలు కోటీశ్వరులు అయ్యారు తప్ప.. పేదల బతుకులు బాగుపడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు పెట్టుకోవాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం కేంద్రానికి ఏఏఐబీ ప్రాథమిక నివేదిక

మొదటి పేజీ తరువాయి...

దర్యాప్తు ఆధారంగా ఈ నివేదికను రూపొందించినట్లుగా తెలుస్తోంది. దీనిని మంగళవారం కేంద్ర పౌరవిమాన మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత అధికారులకు సమర్పించినట్లు ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాలు వెల్లడించాయి. అయితే ఈ నివేదికలో ఏమున్నది అనేది తెలియాల్సి ఉంది. ఈ వారంలోనే నివేదికను విడుదల చేసే అవకాశమున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. విమానం అదుపు తప్పిన నుంచి కూలిపోయే దాకా పైలట్లు ఏం మాట్లాడుకున్నారు? అలాగే చివరి నిమిషయంలో సిబ్బంది చర్యలు, వాతావరణ పరిస్థితులు, తదితర అంశాలతో ఈ నివేదికను రూపొందించినట్లు సమాచారం. దీంతో ప్రమాదం జరిగిన తీరు, అందుకు దారితీసిన కారణాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. తద్వారా ఇకపై ఇలాంటి ఘోర ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టేందుకు వీలు కలుగుతుంది. జూన్ 12న అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి లండన్‌కు టేకాఫ్ అయిన ఎయిర్ ఇండియా విమానం కొన్నిసెకండ్లకే సమీపంలోని బీజే వైద్యకళాశాల వసతిగృహంపై కుప్పకూలింది. ఈ ప్రమాదంలో మొత్తం 275 మంది చనిపోయారు. ఇది జరిగిన మరుసటి రోజే ప్రమాదంపై దర్యాప్తు చేసేందుకు డైరెక్టర్ జనరల్ జీవీజీ యుగంధర్ నేతృత్వంలో ఏఏఐబీ ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఏవియేషన్ మెడిసిన్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నిపుణులు, నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డు నిపుణులు సభ్యులుగా ఉన్నారు. ఒక బ్లాక్ బాక్స్‌ను జూన్ 13న ప్రమాద స్థలంలోని ఒక భవనం మీద నుంచి, మరొకటి జూన్ 16న శిథిలాల మధ్య నుంచి రికవర్ చేశారు. ఆ బ్లాక్‌బాక్స్‌లను ఏఏఐబీ ల్యాబ్‌కు తరలించి, అందులోని డేటాను విజయవంతంగా డౌన్‌లోడ్ చేసి ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తున్నారు.

### విమానయాన సంస్థతో పార్లమెంటరీ కమిటీ చర్చలు

మరోవైపు పౌర విమానయాన మంత్రిత్వశాఖ, విమానయాన సంస్థల అధికారులతో మంగళవారం పార్లమెంటరీ కమిటీ చర్చలు జరిపింది. ఈ సందర్భంగా ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం విషయాన్ని ప్రస్తావిస్తూ, దర్యాప్తు నివేదిక ఎప్పుడు సిద్ధమవుతుందో తెలియజేయాలని పలువురు ఎంపీలు కోరినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత శ్రీనగర్ ఎయిర్‌ఫేర్ పెరగడంపై పలువురు సభ్యులు ఆందోళన వ్యక్తం చేసినట్లు చెప్పాయి. అలాగే బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ(బీసీఏఎస్) పనితీరుపై ఆడిట్‌ను నిర్వహించాలని కోరినట్లు తెలిపాయి.

# బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు చేయండి





మైలార్‌దేవుపల్లి డివిజన్‌లో అమ్మవారి దేవాలయాలను సందర్శించి బోనాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

బుద్వేల్, జూలై 86నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో రానున్న బోనాల ఉత్సవాల సందర్భంగా కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలని బీజేపీ రాజేంద్రనగర్ నియోజవర్గం ఇంచార్జి, మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలో ఉన్న పలు అమ్మవారి దేవాలయాలను ఆయన అధికారులతో కలసి పరిశీలించారు. అమ్మవారి దేవాలయాల వద్ద రోడ్లు, పారిశుధ్యం, విద్యుత్ దీ పాలు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల శుభ్రం చేయాలన్నారు. పల్లె చెరువు కట్టమైసమ్మ దేవాలయం వద్ద ఆది, సోమ, మంగళవారాలలో బోనాల ఉత్సవాలు జరుగుతాయని, ఆ మూడు రోజుల పాటు ఏర్పాట్లు చేయాలన్నారు. దేవాలయాల సుందరీకరణ పనులు, తాత్కలిక విద్యుత్ దీపాల ఏర్పాటు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మైలార్దేవుపల్లి బలరామ కృష్ణ భజన మం డలి, ఉమ్మడి దేవాలయ కమిటీ సభ్యులు నోముల ప్రకాశ్, రావుల భాస్కర్, కాశమౌని అనిల్ మ దిరాజ్, వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది రాహుల్, లోక్నాథ్, సురేందర్, నర్సింహ్మా, శేఖర్ లు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో బోనాల ఉత్సవాలు



శివరాంపల్లి చౌరస్తా వద్ద వైయస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

## డాక్టర్ వైయస్సార్‌కు ఘనంగా నివాళులు

రాజేంద్రనగర్, జూలై 8(నమస్తేయ్5) స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ ప్రజాహితం కోసం చేసిన సంక్షేమ పథకాలతో ఆయన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని మాజీ వార్డ్ కమిటీ సభ్యులు, బి ఆర్ ఎస్ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా కొనియాడారు. మంగళవారం స్వర్గీయ మాజీ సీఎం రాజశేఖరరెడ్డి 76 వ జయంతి సందర్భంగా శివరాంపల్లి లో ఆయన విగ్రహం కీ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమము లో వైస్సార్ అభిమానులు సోమ శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, రత్నం, సోమ సందీప్, రవి తదితరులు పాలొగ్గాన్నారు.



మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. సదాలక్ష్మీ, తదితరులు. పేదల పెన్నిధిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడానికి ప్రతి కార్యకర్త, నాయకుడు కృషి చేయాలన్నారు.

- బుద్వేల్, నమస్తే ఉదయం



## బడుగు, బలహీన వర్గాలకు వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి

### ప్రజల చిరస్మరణీయంగా నిలిచిపోయిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి

### టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్

కూకట్‌పల్లి, జూలై 8 (నమస్తే ఉదయం) ఎమ్మెల్యేగా, ఎంపీగా, ముఖ్యమంత్రిగా, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కేపిహెచ్బి కాలనీ బస్టాండ్ లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో రమేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ వంటి వినూత్నమైన పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బాలాజీ నగర్ డివిజన్, బాలానగర్ డివిజన్, అల్లాపూర్ డివిజన్ బాలాజీ నగర్ హాలో కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో, బాలానగర్ లో నాగిరెడ్డి ఆధ్వర్యంలో, అల్లాపూర్ మస్తాన్ రెడ్డి రంగారావు ఆధ్వర్యంలో ప్రాంతాల్లోనూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి రమేష్ నివాళు లర్పించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మెడికల్ క్యాంపు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



వైద్యం కోసం ఎల్ఓసి అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## పేదల వైద్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ వరం: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, జూలై 8(నమస్తే ఈ) పేదల వైద్యం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని నియోజకవర్గ ప్రజలకు నిరంతరం సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసేందుకు కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారంరాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్ పల్లి కి చెందిన నాంపల్లి ఉమాపతి అనారోగ్యంతో మల్టీస్పెషాలిటీ హాస్పత్రిలో వైద్యం పొందారు .స్థానిక నాయకుల ద్వారా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో 60 వేల రూపాయల చెక్కుఅందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పలుగుచెరువు మహేందర్, సీనియర్ నాయకులు అనుముల జాన్ పాల్, వడ్లకొండ సురేష్ , ఇటికాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

రాజేంద్రనగర్, జూలై 8 (నమస్తే ఉదయం):భారత రాష్ట్ర సమితి గౌరవ అధ్యక్షులు, మాజీ మంత్రి కేటీఆర్ ను రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లికి డివిజన్ కు చెందిన కొంపల్లి జగదీష్, యాదగిరి భాస్కర్ లు నంది నగర్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడతూ... మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. రానున్న పంచాయితీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కంకణబద్ధులై పని చేయాలన్నారు.





వ్యవసాయ పాలిటెక్నిక్ లో సీటు పొందిన శ్రీ వర్ధన్ కు అర్హత పత్రాన్ని అందచేస్తున్న రిజిస్ట్రార్ డాక్టర్ జీ ఈ సీ హెచ్ విద్యా సాగర్

## ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్శిటీలో ప్రారంభమైన డిప్లొమా కోర్సుల కౌన్సిలింగ్

బుద్వేల్, జూలై 8(నమస్తే ఉదయం) 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ డి ప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం మంగళవారం రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో కౌన్సిలింగ్ ప్రారంభమైంది. మొదటి సీటు కేటాయింపు పత్రాన్ని శ్రీవర్ధన్ కు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ అగ్రికల్చరల్, డైరెక్టర్ ఆఫ్ పాలిటెక్నిక్స్ డాక్టర్ కె. ఝాన్సీరాణి, డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ కేబీ ఈశ్వరీ, డీన్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనింగ్ కె. వి రమణారావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎం. మల్లారెడ్డి, ప్రొఫెసర్ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీస్ డాక్టర్ శ్రావణ్ కుమార్, విశ్వవిద్యాలయానికి చెందిన వివిధ విభాగాల సిబ్బంది. విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.


# హైదర్‌గూడలో హైడ్రా కూల్చివేతలు

హైదర్ గూడ నలంద నగర్ లో ఓపెన్ స్పేస్ లో నిర్మించిన ప్రహరీ గోడ ను కూల్చి వేసిన హైడ్రా అధికారులు





హైడ్రా ఇన్స్ పెక్టర్ తిరుమలేశ్ తో వాగ్వివాదానికి దిగిన బాధితులు



ప్రహరీ గోడ కూల్చవద్దంటూ ఎస్కవలేటర్ టైర్ల కింద పడుకున్న లక్ష్మమ్మ



ప్రహరీ గోడ ను కూల్చి నలంద నగర్ హౌసింగ్ సొసైటీ కి స్థలాన్ని అప్పగించిన హైడ్రా అధికారులు

బుద్వేల్, జూలై8(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ నలందనగర్ లో ఏజీఆఫీస్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కి చెందిన 1094 గజాల స్థలంలో ఇతరులు నిర్మించిన ప్రహరీగోడ ను మంగళవారం హైడ్రా ఆధికారులు నేల మట్టం చేసి ఆ స్థలాన్ని నలందనగర్ హౌసింగ్ సొసైటీకి అప్పగించారు. ప్రహరీగోడ ను కూల్చవద్దని, ఆది మా తాతల కాలం నుంచి వస్తున్న ఆస్తి అని ఎస్కవలేటరు క్రింద పడుకుని అడ్డు పడిన అలి లక్ష్మమ్మతో పాటు అడ్డుకున్న అలి చంద్రశేఖర్, ఇ. యాదగిరి, వెంకటేశ్ లను హైడ్రా పోలీసులు ఆరెస్ట్ చేసి నాలుగు గంటల పాటు రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో ఉంచారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి... 2001లో హైదర్ గూడ లో ఏజీ ఆఫీస్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో నలందనగర్ కాలనీ పేరిట లే ఔట్ చేశారు. వారికి అదే ప్రాంతంలో 1094 గజాల స్థలం ఓపెన్ స్పేస్ గా ఉ ంది. ఈ విషయం హుడా లే ఔట్ లో కూడా ఉంది. అయితే ఆ స్థలం మా తాత కాడెం లాలయ్య పేరుతో ఉందని, అక్కడ మాకు ఒక ఎకరం 33 గుంటలు ఉండగా దానిలోంచి 29 గుంటలు అమ్మామని, అది పోగా 44 గుంటలు ఉండాలని లాలయ్య వారసులు ఇ.యాదగిరి, లక్ష్మమ్మ, అలి చంద్రశేఖర్, వెంకటేశ్ లు చెబుతు ఆ స్థలంలో ప్రహరీ గోడ నిర్మించారు. దీంతో నలంద నగర్ కో ఆపరేటివ్ ఔసింగ్ సొసైటీ సభ్యులు హైడ్రాను ఆశ్రయించి హుడా లే ఔట్ లో ఉన్న తమ స్థలంలో ప్రైవేటు వ్యక్తులు ప్రహరీ నిర్మించారని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ను స్వీకరించిన హైడ్రా అధికారులు లక్ష్మమ్మ, యాదగిరి తదితరులకు నోటీసులు అందజేశారు. దానికి వారు సమాదానం ఇచ్చినప్పటికి అది వాస్తవం కాదని గ్రహించిన హైడ్రా అధికారులు మంగళవారం ఇన్స్ పెక్టర్ తిరుమలేశ్ ఆధ్వర్యంలో కూల్చివేతలు చేపట్టారు. ఖాళీ ప్రదేశంగా ఉ న్న 1094 గజాలలో ఉన్న ప్రహరీని నేలమట్టం చేసి ఆ స్థలాన్ని నలంద నగర్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి అప్పగిం చారు. దీంతో నలందనగర్ కో ఆపరేటివ్ హౌసింగ్ సోసైటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. హైడ్రా అధికారుల సహకారంతో తమ కాలనీకి చెందిన పార్కు, ఓపెన్ స్పేస్ తమకు దక్కిం దన్నారు. అన్యాయంగా హైడ్రా అధికారులు తమ స్థలంలో ఉన్న ప్రహరీగోడను కూల్చివేశారు : లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు హైదర్ గూడ సర్వే నెంబర్ 16లో తాతల కాలం నుంచి తమకు 1.33 గుంటల స్థలం ఉందని, అం దులో 29 గుంటలు విక్రయించగా, మిగిలిన 44 గుంటలు తమ పేర్ల పైన ఉందని అలి లక్ష్మమ్మ, యాదగిరి, చంద్రశేకర్, వెంకటేశ్లు తెలిపారు. తమ స్థలంలో నిర్మించుకున్న ప్రహరీ గోడను అకారణంగా హైడ్రా అధికారులు కూల్చివేశారన్నారు. ఒక వేళ అది నలందనగర్ కో ఆపరేటివ్ హౌసింగ్ సోసైటీ ది అయితే తమ స్థలం ఎక్కడుందో చూపాలన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో గ్రామ పంచాయతీల అభివృద్ధి కృషి చేయాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై7 ( నమస్తే ఉదయం) పంచాయతీ కార్యదర్శులు శిక్షణలోతెలిపారు.గ్రామాన్ని నేర్చుకున్న అంశాలను గ్రామస్థాయిలో పూర్తిగా అమలు చేసి,ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అన్నారు.మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నందు భారత ప్రభుత్వం పరిపాలన సంస్కరణలు,ప్రజా ఫిర్యాదుల విభాగం,సిబ్బంది,పెన్షన్ల మంత్రిత్వశాఖ సహకారంతో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ,పంచాయతీరాజ్ గ్రామీణాభి వృద్ధి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం,గ్రామసభలపై ప్రతీ మండల నుంచి ఇద్దరు చొప్పున పంచాతీయ కార్యదర్శులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర అత్యంత ముఖ్యమైందని తెలిపారు.గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలంటే,కార్యదర్శి ప్రజలతో బలమైన అనుబంధాన్ని నెలకొల్పి,వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకుంటూ




నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం గ్రామస్థాయిలో జరుగుతున్న ప్రతి కార్యక్రమం, ప్రజలకు అందాల్సిన సేవలు, అభివృద్ధి పనులు గ్రామసభల ద్వారానే చర్చించబడాలని,అవి పారదర్శకంగా జరగాలని సూచించారు.ప్రభుత్వ పథకాలను అర్హుల వరకు చేరేలా చూడాలని సూచించారు.సమాచార హక్కు చట్టం ప్రతి పౌరుడికి ముఖ్యమైన సాధనం అని పేర్కొన్నారు. ప్రజలెవరికైనా ప్రభుత్వ పనులు, పథకాల వివరాలు తెలుసుకునే హక్కు ఉందని, అందువల్ల పంచాయతీ కార్యదర్శులు తమ వద్ద ఉన్న సమాచారాన్ని పారదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు.మహిళా సంఘాలు,యువజన సంఘాలు, గ్రామ స్థాయిలోని ఇతర సంఘాలతో కలిసి పని చేస్తే అభివృద్ధి వేగంగా సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామాల్లో అన్ని రంగాలలో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ, జిల్లాలో ఉత్తమ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కార్యదర్శులకు సూచించారు. ఈశిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలనిపంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీపీవో నాగేంద్రం,మాస్టర్ ట్రైనర్ రిటైర్డ్ డీపీవో కృష్ణ, శిక్షణ రీజినల్ మేనేజర్ డా.హన్మంతు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు అంచనాల రూపొందించండి: ఎమ్మెల్యే జిఎంఆర్

**సుదీర్ఘంగా కొనసాగిన దేవరకద్ర మండల, మున్సిపాలిటీ రివ్యూ సమావేశం**

దేవరకద్ర ,జూలై8(నమస్తే ఉదయం) మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి అంచనాల రూపొందించాలని దేవరకద్రనియోజకవర్గ ఎమ్మెల్యే జిఎంఆర్ అధికారులను మంగళవారం దేవరకద్ర నియోజకవర్గం క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్, మండల అధికారులు, మండలం లోని అన్ని గ్రామాల , దేవరకద్ర మున్సిపాలిటీ ప్రజలతో ఉదయం నుండి రాత్రి దాకా సుదీర్ఘంగా ముఖాముఖి, సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం నిర్వహించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా మున్సిపాలిటీ, మండలం లోని సమస్యలను ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో... ఆ సమస్యలపై అధికారులతో చర్చించి, పలు సమస్యలను తక్షణం పరిష్కరించి, మిగితా సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించి, త్వరలో వాటిపై రివ్యూ నిర్వహిస్తానని తెలియజేసి, అదేవిధంగా దేవరకద్ర మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించిన క్షేత్రస్థాయిలో పర్యటించి, అంచనాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే జియంఆర్ ఆదేశించారు.



## వైయెస్ఆర్ సేవలు చిరస్మరణీయం

**కాంగ్రెస్ నేత గొట్టిముక్కల వెంకటేశ్వరరావు**

కూకట్‌పల్లి, జూలై 8 (నమస్తే ఉదయం)ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి సీనియర్ నేత గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. మంగళవారం వైయస్సార్ జయంతిని పురస్కరించుకొని స్థానిక నేత తెట్టబావి ఆనంద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలకు వారు ముఖ్య అతిదులుగా హాజరై రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేకును కట్ చేసిన వారు రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను వివరిస్తూ ఆయన మార్గంలో నడవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆర్ భగవంతు రెడ్డి, సెంట్ ఆందోని ప్రిన్సిపల్ జీవన్ , నాయకులు నర్సింలు ముదిరాజ్, వనం ఆంజనేయులు, ఏం.కనక రెడ్డి, ప్రభాకర్ , జగదీష్ , శరత్ రెడ్డి, ఎల్లారెడ్డి,శంకర్ రెడ్డి,డి తిరుపతిరెడ్డి, కనకయ్య, చారి, సాల్మాన్, గజేంద్ర రెడ్డి, మైపాల్ రెడ్డి ,ఎండి మౌలానా, సులోచన, ప్రభావతి, మేరీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి

**ప్రతీ పేదవాడి గుండెల్లో గూడు కట్టుకున్న మహెూన్నతమైన వ్యక్తి వైయస్ఆర్**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

కూకట్‌పల్లి, జూలై 8 (నమస్తే ఉదయం) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్ లలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వైఎస్ రాజశేఖరరెడ్డి 76 వ జయంతి పురస్కరించుకొని ఘనంగా నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిధులుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై కేక్ లు కట్ చేసి, వైయస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన, అనంతరం రక్తదాన శిబిరంలో, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ వైఎస్ఆర్ ఎన్నికల్లో ఓటమి ఎరుగని మహానేత అని, రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని బలంగా నమ్మిన రైతు జన బాంధవుడు అని, ఆయన హయాంలోనే అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అమలు చేసి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. 2003 లో రాష్ట్ర వ్యాప్తంగా మండుటెండలో దాదాపు 1450 కిలోమీటర్లు పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని, పాద యాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకొని ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, నిరుపేదల ఆరోగ్యం కోసం ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, ఇళ్ళు, ఇళ్ల స్థలాలు,పేద విద్యార్థులకు ఫీజు రీయంబర్సుమెంటు, రైతులకు రుణ మాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేటికీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయ స్థానాన్ని దక్కించుకున్నారని అన్నారు. ఆయన పేదల సంక్షేమమే లక్ష్యంగా తన ఆఖరి శ్వాస వరకు పరితపించిన జన హృదయ నేత అని, తను భౌతికంగా లేకపోయిన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఏకైక వ్యక్తి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాల అడుగుజాడల్లో ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పోరేటర్ దండుగుల యాదగిరి, ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, సంజీవ్ రావు, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, జస్వంత్ రావు, సాధు ప్రతాప్ రెడ్డి, గూడెపు నాగరాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, సీనియర్ మహిళా నాయకురాళ్లు జ్యోతి, స్వరూప గౌడ్, బండి సుధ, రేష్మా, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, కృష్ణ రాజ్ పుత్, మధు గౌడ్, మేకల రమేష్, తమ్మినేని ప్రవీణ్, మల్లికార్జున్ యాదవ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, అరవింద్ రెడ్డి, మాట్టే ప్రసన్న, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు రజిత, భారతమ్మ, గుండా జ్యోతి, ఏఎంసీ డైరెక్టర్లు ఫణికుమార్, జమీల్, అరుణ్ గౌడ్, పులి శివకుమార్ గౌడ్, కరుణాకర్ నాయుడు, కొప్పిశెట్టి దినేష్, మధు మోహన్, అనిల్ యాదవ్, సుంకన్న, విట్టల్ రెడ్డి, భరత్, పొడుగు అప్పారావు, మహేందర్, పల్లపు వేణు, కొండల్ రెడ్డి, జహింగిర్, జిట్టా సునీల్ యాదవ్, మేకల మైకేల్, అక్బర్, శేఖర్ గజానంద్, కలికోట మహేష్, బాల్ రాజ్, శంకర్, జల్లా శివ, నజీర్, జిబిన్, బాలయ్య, వైయస్ఆర్ అభిమాన సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వైయస్సార్ స్ఫూర్తితో ముందుకు సాగిపోదాం

**రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అని నమ్మిన ఏకాక వ్యక్తి వైయస్సార్**

**ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా చెరగని ముద్ర వేసుకున్న ఏకై నాయకుడు వైయస్సార్**

**జయంతి వేడుకలో పాల్గొన తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్**

కూకట్‌పల్లి, జూలై 8 (నమస్తే ఉదయం) మహానేత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి కులమతాలకు అతీతంగా ప్రాంతాలకు అతీతంగా మెచ్చిన మహా నాయకుడు, పేద ప్రజల గుండెల్లో ఆయన ప్రవేశపెట్టిన పథకాలు పావలా వడ్డీ, రైతు రుణ మాఫీ, ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్యశ్రీ లాంటివి చిరస్థాయిగా నిలిచిపోయాయి. కాంగ్రెస్ పార్టీని ఏకధాటిగా నడిపించిన మహా నాయకుడు అయన అని స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి మరో వైఎస్ అవుతారని తెలియజేశారు.వైఎస్ రాజశేఖరరెడ్డి అనే నేను అంటూ లక్షలాది మంది ప్రజల సాక్షిగా ఉచిత విద్యుత్ ఫైల్‌పై చేసిన తొలి సంతకం నేటికీ ప్రతి రైతు ఇంటా వెలుగు రేఖలు పంచుతూనే ఉందయ్యా పేదోళ్ల శరీరానికి జబ్బు చేస్తే ఆరోగ్యశ్రీ అంటూ పెద్ద వైద్యం చేయించిన మనసున్న వైద్యుడా మీరు నిలిపిన ప్రతి ప్రాణం మీ కోసం ఎదురు చూస్తోందయ్యా కడలి పాలవుతున్న నదీ జలాలను జలయజ్ఞంతో కట్టేసి బీడు భూముల్లో రతనాల పంటలు పండించిన రైతు బిడ్డా కర్షకలోకం మీ కోసం కన్నీళ్లు కారుస్తోందయ్యా ప్రతి ఇంటి బిడ్డకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో అక్షర జ్ఞానం పెంచిన మార్గదర్శకుడా మీ కోసం విద్యార్థి లోకం రెండు చేతులు జోడిస్తోందయ్యా. రైతు మెడపై వేలాడుతున్న అప్పుల ఉరికొయ్యను రుణాల రద్దుతో తెగనరికిన పేదల పక్షపాతీ మీ ఔదార్యానికి ప్రతి ఇల్లూ రుణపడి ఉంటానంటోందయ్యా. విధి మిమ్మల్ని దూరం చేసినా వైఎస్ అనే నేను అంటూ ప్రతి గడపలో మీరు చేసిన అభివృద్ధి సంతకం ఐదు కోట్ల ప్రజానీకం గుండెల్లో పదిలంగా ఉంది రాజన్నా అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.



రైతులతో సమావేశమైన ఏవో శ్రీలత

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలి

**ధరూర్ మండల ఏవో శ్రీలత**

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై8 (నమస్తే ఉదయం)డిజిటల్ పట్టా పాస్ బుక్ కలిగిన ప్రతీ రైతు కూడా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని ధరూర్ మండల వ్యవసాయ అధికారిణి శ్రీలత తెలిపారు. మంగళవారం ధరూర్ రైతువేధికలో ధరూర్ ఏఈఓ రంగారెడ్డి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఫార్మా రిజిస్ట్రేషన్ ప్రక్రియను ధరూర్ ఏఈఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...రైతులు తమ ఆధార్ కార్డు, ఆధార్ కార్డు అనుసంధానించబడిన మొబైల్ తో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద ఫార్మర్ రిజిస్టర్ నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆధార్ తో దేశంలోని ప్రతీ పౌరుని కి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతీ రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనిక్ కోడ్ ) ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపారు.భూమి ఉన్న ప్రతీ రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ చేయనున్నట్లు పేర్కొన్నారు. పీఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందేందుకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రంగారెడ్డి, మార్లబీడు ఏఈఓ రోహిత్, రైతులు పాల్గొన్నారు.




పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని చైతన్య పరుస్తున్న విద్యాశాఖ అధికారులు

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

కేటిదొడ్డి, జూలై 8(8)బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అంగన్ వాడీ సూపర్ వైజర్ సురేఖ అన్నారు. మంగళవారం కేటిదొడ్డి మండలం కుచినెర్ల గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ ఆధ్వర్యంలో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సురేఖ చిన్నతనంలో పెళ్లిళ్లు చేయడం వల్ల జరిగే నష్టాల గురించి వివరించారు. బడి బయట పిల్లలు అందరూ బడికి వెళ్లి చదువుకుంటే వారికి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సామాజిక కార్యకర్త పద్మ, అంగన్వాడీ టీచర్ విద్యాపతి, గ్రామ పెద్దలు,పిల్లలు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత వైయస్సార్

కొత్తకోట, జూలై 8(నమస్తే ఉదయం) ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత డాక్టర్ వైయస్సార్ అని కొత్తకోట మండల కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. మంగళవారం కొత్తకోట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షులు నాగారపు బిచ్చల్లి యాదవ్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి ప్రజా నాయకుడు వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్తకోట మండలం అముడబాకుల శివారు దగ్గర ఉన్న డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ...డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమా లు చేపట్టాడని ప్రజల మనసులో చిరస్థాయిగా ఉంటాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి , ఎన్ జే బోయజ్, వనపర్తి జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పి జె. బాబు, మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు జె ఎం మీషేక్, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, జెసిబి. రాములు, రావుల కర్ణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంద వెంకటేష్,సలీం బాయ్,పి రవీందర్ రెడ్డి, జె సుభాష్, పి మోహన్ రెడ్డి, కొమ్ము క్రాంతి కుమార్ శ్యామ్,ముజీబ్, సాయిలు యాదవ్, పెంటన్న యాదవ్ యాదగిరి రెడ్డి, రమణయ్య, యాదయ్య, భాస్కర్, ఇబ్రాయిల్ , బాలరాజు, ఇజాజ్, కురుమన్న, %+వీ=% సోషల్ మీడియా నవీన్ కుమార్ తదితరులు %హా=% జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.



